మా అమ్మా-నాన్నలు మా మీద చూపించే ప్రేమ ఆప్యాయతలు గురించి వ్రాయండి.

నాకు మా అమ్మా-నాన్నలంటేనే చాలా ఇష్టం. మా నాన్నగారు ఇంజనీరు. ఇతని పేరు సుబ్రమణ్యాం. మా అమ్మ గృహిణి పేరు జ్యోతి.
మా అమ్మా నాన్న గారు నాకు చదువులో చాలా సహాయం చేస్తారు. నాకు ఏమైనా సమస్య ఉంటే పరిష్కరిస్తారు. నా అవసరాలకు కావలసిన అన్ని వస్తువులు కొనిస్తారు. ప్రతి పోటిలో పాల్గొనే టట్లు ప్రోత్సహిస్తారు. నాతో కలిసి చాలా ఆటలు ఆడుతారు. ఉదాహరణకు :- కారమ్స్, చెస్, పాములు మరియు నిచ్చెన మరియు బాట్మింటన్.
ఆరోగ్యం బాగా లేనప్పుడు మంచి వైద్యశాలలో ఉన్న ఒక మంచి వైద్యుడికి చూపించి మంచి మందులు ఇప్పిస్తారు. స్నేహితుల ఇళ్లకు కూడా ఆడుకోవడానికి సెలవు దినాల్లో పంపిస్తారు.

మా మిత్రులు వచ్చినప్పుడు మా అమ్మ మంచి మంచి పిండివంటలు మిఠాయిలు చేసి పెడతారు. నేను ఒంటరిగా అంగడికి వెళ్లేటప్పుడు చాలా జాగ్రత్తలు పాటించమని చెప్తారు. ఉదాహరణకు : రోడ్డు క్రాస్ చెయ్యడం. నేను ప్రతి రోజు టైమ్ టు టైమ్ అన్ని పనులు చేయడంలో చాలా సహకరిస్తారు మరియు ప్రోత్సహిస్తారు.

నాకు మా అమ్మా, నాన్న అంటే చాలా ఇష్టం. నాకు ఇలాంటి తల్లి-దండ్రులు దొరకడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఇవి మా అమ్మా-నాన్నలు నా మీద చూపించే ప్రేమ ఆప్యాయతలు.

- సుభాష్

VII C

కువైట్